# ఇది ఓ సుబ్బారావ్ కథ

## పావలకూరు జ్ఞానసుందర్

సుబ్రావ్‌కు అందమైన జంటల్ని చూసినప్పుడంతా మనసు పాడైపోతుంది ఒక్కోసారి దిక్కులు తెలియకుండా ఇంటిదారి కూడా తప్పిపోవడం రివాజు.

దీ కంతకూ కారణం సుబ్రావ్‌కు ఇంకా పెళ్ళి కాకపోవడం.

పెళ్ళి చేసుకోవాలనే ఆలోచన బలంగానే నాటుకొని పోవడం వల్లనే సుబ్రావ్ డిగ్రీ ఆరోసారి అనుకోకుండా పాసైపోయాడు. (అంతకుముందు సుబ్రావ్ ఫాదర్ డిగ్రీ పాస్ చేస్తేనే పెళ్లిచేస్తాను అని చెప్పాడు)

ఇంత కష్టపడి డిగ్రీ పాస్‌చేసినా సుబ్రావ్ ఫాదర్ ఒకే మాటన్నాడు. "నీకు ఉద్యోగం వస్తేనే పెళ్ళి" అని. ఆ మాట వింటూనే తల్లడిల్లి పోయాడు. "నువ్వు ఆరోసారిగాని డిగ్రీ పాస్ కాలేదుగదరా వెధవా నీకిప్పుడే ఏమిటి పెళ్ళి" అనుంటేకూడా బాధపడేవాడు కాదు కానీ "నీకు ఉద్యోగం వస్తేనే పెళ్ళి" అమాటే సుబ్రావ్ చెవుల్లో గింగిరుమంటున్నాయి.

ఇక ఆలోచించి లాభంలేదు అని వెంటనే పోస్టాఫీసు కెళ్ళి, 'ఎంప్లాయిమెంటు న్యూసు' కు చందా కట్టేశాడు.

అంతక్రితం లైబ్రరీ ఎక్కడుందో కూడా తెలియదు. (ఆ తర్వాత తెల్సుకుని) లైబ్రేరియన్ కన్నాముందు లైబ్రరీ దగ్గరుండి తలుపులు తెరుస్తూనే (రిలీజయిన సినిమాకు మొట్ట మొదట టికెట్టు తీసుకొని సినిమా హాల్లో అడుగుపెట్టిన సినిమా పిచ్చోడిలా) లోపలికి జొరబడి డెయిలీస్ తీసుకొని వాంటెడ్ కాలమ్స్ అన్నీ తెగ వెదికి తన అర్హతకు తగ్గవి నోట్ చేసుకొని ఇంటికి వచ్చి ఆ రోజే ఉద్యోగానికి అప్లై చేశాడు. రాత్రింబవళ్ళు నిద్రాహారాలు మాని అప్లికేషను ఫిలప్ చేయడం మార్కుల లిస్టులు అవీ ఇవీ జిరాక్సు చేయడం, అటెస్టేషన్సు చేయడం దీనితో ఇరవైనాలుగ్గంటలు గడిపేవాడు. ఒక్కోసారి నిద్రకుపక్రమించినా కళ్ళ ముందు వాంటెడ్ కాలమ్స్ వచ్చి నిల్చేవి.

తెల్లకాగితాలు ఇంకుబాటిల్ (పెద్దది) ఎన్వలప్స్ ఒక కట్టకొని తేవడం చూచిన ఒక ఫ్రెండు "ఏమిట్రా సుబ్రావ్ కథల్రాయడం వంటి పన్లు ఏమయినాచేస్తున్నావా?" అన్నాడు. "నా జీవితమే ఒక కధలా వుంది" అన్నాడు. తెలుగు సినిమాలో బరువైన పాత్ర చెప్పిన డైలాగులా. వీడేదో పిచ్చోడు అయిపోయేటట్లుంది అనుకుంటూపోయాడు సుబ్రావ్ ఫ్రెండ్.

ఇన్ని చేస్తున్నా కొన్ని ఉద్యోగాలకు ఇంటర్‌వ్యూలు వచ్చేవి. కొన్నిటికి అసలు జాడే తెల్సేది కాదు వచ్చిన ఇంటర్వ్యూలకిల్లా హాజరయ్యేవాడు. అయినా ఫలితం లేకపోయేది. ఇక తనకు ఈ జన్మలో పెళ్ళికాదు. ఆజన్మ బ్రహ్మచారిగానే చనిపోవాల్సిందేనా? తన భార్యతో కల్సి తను ఏమిటేమిటో చేయాలనుకున్నాడు. "తన ఆశలన్నీ అడియాశలేనా" అని తనకు తాను వాపోయేవాడు.

పట్టు వదలని విక్రమార్కుడిలా తన పట్టు వదల్లేదు. గడ్డం పెంచేసాడు. జుట్టుపెంచేసాడు పిచ్చాడిలా తయారయ్యాడు.

ఇదంతా చూసి సుబ్రావ్ మదర్ వాళ్ళ భర్తతో "ఏమండి! వాడి పెళ్ళిచేసెయ్యండి పిచ్చాడిలా తయారవుతున్నాడు" అంది.

"వాడు పిచ్చాడయినా ఫర్వాలేదు. వాడికి ఉద్యోగం వస్తేనే పెళ్లి" అన్నాడు.

ఆడపిల్ల చెప్పుతో కొట్టినా బాధపడేవాడు కాదు వాళ్ళ నాన్న ఆమాట అంటూనే నిమిషానికి అరవైసార్లు కొట్టుకోవడానికి బదులు గుండె యాభై ఎనిమిదిసార్లు కొట్టుకొంది.

ఉన్నట్టుండి ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలో జాయినవ్వమని డైరెక్ట్ అపాయింట్‌మెంట్ వచ్చింది. అది చూస్తూనే సుబ్రావ్ తండ్రిగారు సంతోషపడిపోయారు. కానీ సుబ్రావ్ మొహంలో సంతోష ఛాయలు కనబడక పోయేసరికి—

"ఏమిట్రా సుబ్బారావ్ అలావున్నవ్?" అన్నాడు

"ఏమీలేదు నాన్నగారు అపాయింట్‌మెంట్ ఆర్డరులో డిపాజిట్‌గా మూడువేలు కట్టమన్నారు".

"ఓస్ అంతేకదా బాధపడి పోతున్నావు" అని వెంటనే మూడువేలు తెచ్చిఇచ్చి ఉద్యోగంలో చేరడానికి ఇంకా నాలుగురోజులున్నా వెంటనే బయల్దేరదీసాడు. దగ్గరుండి ట్రైనెక్కించి మరీ వచ్చాడు.

సుబ్రావ్ తండ్రిగారు రైల్వే స్టేషన్‌నుంచి అటే ఆ ప్రక్క ఊళ్ళో ఉంటున్న తన చెల్లెలింటి కెళ్ళి "ఏమిటే అలివేలూ సుబ్బడికి ఉద్యోగం వచ్చేసింది నెలకు ఏడువందల జీతం. వాడు పెళ్ళో, అని గోల పెడుతున్న విషయం నీకు తెల్సిందేగా వెంటనే మీ అమ్మాయికి, మా అబ్బాయికి పెళ్ళి తతంగం చెయ్యి" అన్నాడు ఆ మాట వింటూనే సంతోషంతో అలివేలు ముఖం చేటంతయ్యింది.

"నిజమేనా అన్నగారు ఎక్కడ ఏమిటి విశేషాలు"

"మద్రాసులో. వీడికి అరవం తెలియదు.

**ఆడపిల్ల చెప్పుతో కొట్టినా బాధపడేవాడు కాదు. వాళ్ళ నాన్న ఆమాట అంటూనే నిమిషానికి అరవైసార్లు కొట్టుకోవడానికి బదులు గుండె యాభై ఎనిమిదిసార్లు కొట్టుకొంది. ఉన్నట్టుండి ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలో జాయినవ్వమని డైరెక్ట్‌అపాయింట్ మెంట్ వచ్చింది.**

ఏం బాధలు పడ్తాడో ఏమిటో" అన్నాడు. సుబ్రావ్ ఫాదర్.

"వాడికేం అన్నగారు బి ఏ. పాస్ అయ్యాడు" అంది ఇంకెవ్వరూ దేశంలో బి.ఎ పాస్ కానట్టు.

"ఇంతకీ అమ్మాయి ఎక్కడ ?"

"అదిగో ఆ తలుపు చాటు నుంచి వింటోంది చూడు వాళ్ళ ముద్దుల బావ విశేషాలన్నీ" ంది

తలెత్తి చూసిన సుబ్రావ్ ఫాదర్‌కు ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ సిగ్గుతో లోపలి కెళ్ళిన సుబ్రావ్ వుడ్‌బి వైఫ్ సరోజ కనబడింది

"సరేలే ఇకనే వెళ్ళొస్తా. ముహూర్తాలు ఎప్పుడున్నాయో తెల్సుకుని నీకు తెల్పుతా" అంటూ ఇంటికొచ్చేశాడు.

పంచాంగంలో రెండు నెలల వరకు ముహూర్తాలు లేవని తెల్సి సుబ్రావ్ ఫాదర్ ఆ విషయమే సవివరంగా ఉత్తరాలు రాశాడు కుమారుడికి.

ప్రతినెలా నాలుగొందలు పంపేవాడు.

రెండునెలలు గడిచిపోయాయి.

ముహూర్తాలు నిర్ణయించేసారు. సుబ్రావ్‌ను ఒకనెల శెలవుపెట్టి రమ్మని ఉత్తరాలు రాసాడు

సుబ్రావ్ తండ్రి ఆ ఉత్తరం అందినరోజే వచ్చి వాలిపోయాడు. పెళ్ళికి ఇంకా రెండు రోజులుంది. ఆ రెండు రోజులు రెండు యుగాలుగా గడిచాయి సుబ్రావ్‌కు

ముహూర్తం రోజు రానే వచ్చేసింది తాళి కట్టేశాడు. కన్న కలలన్నీ నిజమైనాయని



సరోజ సుబ్రావ్ ఇద్దరూ కల్సి సంతోషపడిపోయారు.

ఒకనెల గడిచిపోయింది. ఉద్యోగానికి వెళ్ళాలనే ఆలోచనే సుబ్రావ్‌కు లేకపోయేసరికి ఆ రోజు సుబ్రావ్ ఫాదర్ వైఫ్‌తో "ఏమిటే మనవాడు పెళ్ళాన్ని ఎప్పుడు తీసుకెళ్తాట మద్రాసుకు" అన్నాడు

"వాడిక మద్రాసుకు వెళ్ళడట."

"అంటే—"

"ఈ రోజే చెప్పాడు వాడిక మద్రాసుకు వెళ్ళడట. మద్రాసులో ఉద్యోగమూ లేదట, వల్లకాడు లేదట. మీరు వాడికి త్వరగా పెళ్ళి చెయ్యకపోయేసరికి వాడు వాడి పెళ్ళాం సరోజ కల్సి ఈ ఐడియా వేసారుట"

"ఏమి అయిడియానే త్వరగా చెప్పు నాతల బ్రద్దలయిపోతూంది"

"ఉద్యోగంలో చేరమని వచ్చాయి చూడండి ఆ కాగితాలు వీడు పంపినవే నట"

"మరి నెలనెల మనకు నాలుగు వందలు పంపేవాడే ?"

" సలు ఉద్యోగం ఉంటేగదా. మనదగ్గర తీసుకెళ్ళిన మూడువేలు రూపాయలు నెలనెలా డబ్బు పంపేవాడట" అంది.

ఆ మాట వింటూనే కళ్ళు తిరిగి పడిపోయాడు సుబ్రావ్ ఫాదర్.

